సంగారెడ్డి బాధితులకు యశోదలో చికిత్స

ఒకరి పరిస్థితి విషమం.. నిలకడగా మరో ఇద్దరి ఆరోగ్యం

సిటీబ్యూరో, ఏప్రిల్ 4 (నమస్తే తెలంగాణ): సంగారెడ్డి పేలుళ్ల ఘటనలో తీవ్ర గాయాలకు గురైన ముగ్గురికి హైటెక్ సిటీలోని యశోద దవాఖానలో మెరుగైన చికిత్స అందిస్తున్నట్లు దవాఖాన చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డా.ఎం.రవి కిరణ్ గురువారం విడుదల చేసిన హెల్త్ బులిటిన్‌లో పేర్కొన్నారు. సంగారెడ్డి ఘటనలో తీవ్రంగా గాయపడిన ముగ్గురిని హైటెక్ సిటీలోని యశోద దవాఖానకు తరలించారని, ఈ క్రమంలో వారికి మెరుగైన చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ఇందులో 34 ఏండ్ల వ్యక్తికి ఛాతి, కాళ్లు.. తదితర భాగాల్లో తీవ్రంగా కాలిన గాయాలయ్యాయని, సదరు వ్యక్తికి శస్త్ర చికిత్స జరిపి, పేలుడుతో శరీరంలోకి వెళ్లిన పదునైన పదార్థాలను తొలగించినట్లు వివరించారు. ప్రస్తుతం అతడికి వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నామని, పరిస్థితి విషమంగా ఉన్నట్లు బులిటిన్‌లో వెల్లడించారు. 37 ఏండ్ల మరో వ్యక్తికి సైతం కాలిన గాయాలు ఉన్నాయని, మెదడుకు సైతం గాయమైనట్లు తెలిపారు. అంతేకాకుండా.. ముఖంపై గ్రేడ్-3 మేరకు, శరీర పైభాగంలో పలు చోట్ల కాలిన గాయాలైనట్లు వివరించారు. ఇతడికి కూడా వెంటిలేటర్‌పై న్యూరో, ప్లాస్టిక్ సర్జరీ వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందిస్తున్నామని, ఇతడి పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు తెలిపారు. 24 ఏండ్లున్న మరో వ్యక్తికి సైతం పలు చోట్ల కాలిన గాయాలు ఉండటంతో ఐసీయూ అబ్జర్వేషన్‌లో పెట్టి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ఇతడి పరిస్థితి సైతం నిలకడగానే ఉన్నట్లు హెల్త్ బులిటిన్‌లో వెల్లడించారు.

సరైన ఆధారాలు చూపితే.. నగదు విడుదల చేస్తాం

37 కేసుల్లో.. రూ.1.01 కోట్లు రిలీజ్

జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రాస్

సిటీబ్యూరో, ఏప్రిల్ 4 (నమస్తే తెలంగాణ): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఇప్పటి వరకు 40 కేసుల్లో రూ.50 వేలకు మించి తరలిస్తున్న ఆధారాలు లేని రూ.1.63 కోట్ల నగదును సీజ్ చేశారు. ఈ నగదును జీడీసీకి సిఫార్సు చేయగా, అందులో 37 కేసులకు సంబంధించి పూర్తి ఆధారాలు ఉండటంతో రూ.1.01 కోట్ల నగదును విడుదల చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్ తెలిపారు. జిల్లాలో రూ. 50 వేలకు మించి.. ఆధారాలు లేకుండా తీసుకువెళ్తున్న రూ.1.63 కోట్ల నగదును 40 మంది నుంచి ఎన్ ఫోర్స్‌మెంట్ సీజ్ చేసిందని తెలిపారు. సీజ్ చేసిన నగదులో రూ.10 లక్షలకు మించి పట్టుబడిన రెండు కేసులను ఐటీ శాఖకు అప్పగించినట్లు చెప్పారు. ఒక కేసులో సీజ్ చేసిన రూ.3 లక్షల నగదును, సరైన ఆధారాలు సమర్పించనందున విడుదల చేయలేదని, సంబంధిత వ్యక్తులు సరైన ఆధారాలు చూపించి, డబ్బు విడుదల చేసుకోవాలని సూచించినట్లు తెలిపారు. ఈ విషయంలో ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే జిల్లా గ్రీవెన్స్ కమిటీ చైర్మన్ 9618888110, కమిటీ కన్వీనర్ మొబైల్ నంబర్ 9177872240 లో సంప్రదించవచ్చని తెలిపారు. నగదు సీజ్‌కు గురైన వారు పూర్తి ఆధారాలతో జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోని రెండో అంతస్తులో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ కమిటీ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

రూ.5.31 కోట్ల నగదు స్వాధీనం

ఎన్నికల నియమావళి అమలులో భాగంగా గ్రేటర్ వ్యాప్తంగా ఫ్లయింగ్ స్క్వాడ్ విస్తృతంగా తనిఖీలు చేస్తున్నది. ఎన్నికల కోడ్ వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు రూ.5.31 కోట్ల నగదు సీజ్ చేసినట్లు ఎన్నికల అధికారి తెలిపారు. గడిచిన 24 గంటల్లో రూ.27.12 లక్షల నగదు, రూ.8.23 లక్షల విలువజేసే ఇతర విలువైన వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. నగదు, ఇతర వస్తువులపై 12 ఫిర్యాదులు రాగా.. వాటిని పరిశీలించామన్నారు. ఆరుగురిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశామన్నారు. 55 లైసెన్స్ ఆయుధాలను డిపాజిట్ చేసినట్లు తెలిపారు.

ఎయిర్ టికెట్లు బుక్ చేయాలంటూ.. రూ.71 లక్షలు కాజేసిన చీటర్స్

కమీషన్‌కు ఆశపడి.. బ్యాంకు ఖాతాలు అందించిన నలుగురు యువకుల అరెస్టు

సిటీబ్యూరో, ఏప్రిల్ 4 (నమస్తే తెలంగాణ): సైబర్‌నేరగాళ్లతో చేతులు కలిపి 10 శాతం కమీషన్‌కు బ్యాంకు ఖాతాలు అందజేస్తున్న హైదరాబాద్‌కు చెందిన నలుగురు యువకులను సీసీఎస్ సైబర్‌క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. సైబర్‌క్రైమ్ డీసీపీ కవిత కథనం ప్రకారం.. సికింద్రాబాద్‌కు చెందిన బాధితుడిని టెలిగ్రామ్‌లో సైబర్ నేరగాళ్లు సంప్రదించారు. ఆన్‌లైన్‌లో ఎయిర్‌లైన్స్ టికెట్లు బుక్ చేయాలని సూచించారు. ముందుగా లాట్స్ బుక్ చేయాలని, ఆ తరువాత యాప్‌లో ఆటోమెటిక్‌గా మీకు లాభంతో పాటు మీరు పెట్టిన పెట్టుబడి తిరిగి వచ్చేస్తుందంటూ నమ్మించారు. ఒక లింక్‌ను పంపించి, బాధితుడికి మాయమాటలు చెప్పి రూ.71,61,010 మోసం చేశారు. బాధితుడిచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ఇన్‌స్పెక్టర్ ఎస్.నరేశ్ బృందం దర్యాప్తు చేపట్టింది. బాధితుడు డబ్బు డిపాజిట్ చేసిన బ్యాంకు ఖాతాలను పరిశీలించగా.. అవి హైదరాబాద్‌లో ఉన్నట్లు తేలింది. అవి గచ్చిబౌలికి చెందిన పూజారి దామోదర్, కొండాపూర్‌కు చెందిన శ్రీకాంత్‌రెడ్డి, అంకె శ్రీచేతన్, నరేందర్‌కు చెందిన బ్యాంకు ఖాతాలుగా గుర్తించి, ఈ నలుగురిని అదుపులోకి తీసుకొని విచారించారు. సైబర్‌నేరగాళ్లు జింగ్, కాశ్యప్‌లకు తాము బ్యాంకు ఖాతాలు అందిస్తున్నామని, తమ ఖాతాలో డిపాజిట్ అయిన సొమ్ముకు 10 శాతం కమీషన్ ఇస్తున్నారని విచారణలో వెల్లడించారు. నిందితుల గురించి ఆరా తీయడంతో.. దేశ వ్యాప్తంగా 34 కేసులతో ఈ నలుగురికి సంబంధం ఉన్నదని, తెలంగాణలో కూడా 4 కేసులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ మేరకు ఈ నలుగురిని అరెస్ట్ చేశారు.

50 వేల మైలురాయి దాటిన ఇపియోన్ పెయిన్ క్లినిక్

సిటీబ్యూరో, ఏప్రిల్ 4 (నమస్తే తెలంగాణ): ఇపియోన్ పెయిన్ క్లినిక్, రీజనరేటివ్ థెరపీ సెంటర్ నగరంలో మొట్టమొదటి మల్టీ డిసిప్లినరీ పెయిన్ మేనేజ్‌మెంట్ సెంటర్ అని 'ఇపియోన్ పెయిన్' వ్యవస్థాపకుడు డాక్టర్ సుధీర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్లాస్మా రీజనరేటివ్ థెరపీ అందించి.. యాభై వేల క్లినికల్ ప్రక్రియలు విజయవంతంగా పూర్తి చేసినట్లు వెల్లడించారు. చికిత్స పొందిన పేషెంట్లు వారి సొంత కార్యకలాపాలను తేలికగా, ఎటువంటి బాధలు లేకుండా చేయగలుగుతున్నారని పేర్కొన్నారు.

రంజాన్ సందర్భంగా ప్రత్యేక భద్రత

సిటీబ్యూరో, ఏప్రిల్ 4(నమస్తే తెలంగాణ): రంజాన్ సందర్భంగా ముస్లిం మహిళల భద్రత కోసం ప్రత్యేక ఏర్పాట్లు, పర్యవేక్షణ చర్యలు చేపట్టినట్లు షీ టీమ్స్ వెల్లడించింది. షీ టీమ్స్ ఆధ్వర్యంలో చార్మినార్ వద్ద ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. హైదరాబాద్ వ్యాప్తంగా మార్చి నెలలో 66 మంది పోకిరీలను పట్టుకున్నట్లు షీ టీమ్స్ పేర్కొంది. మరో 24 పీటీ కేసులు కూడా నమోదు చేసి, నిందితులను నాంపల్లి కోర్టులో హాజరు పర్చినట్లు అధికారులు తెలిపారు. వీరిలో 8 మందికి న్యాయస్థానం రెండు రోజుల జైలు శిక్ష కూడా విధించినట్లు అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా.. రంజాన్ సమయంలో షాపింగ్ కోసం బయటకు వచ్చే మహిళల భద్రత కోసం ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు హైదరాబాద్ షీ టీమ్స్ అధికారులు పేర్కొన్నారు.

ఆఖరు శుక్రవారం.. ప్రత్యేక ప్రార్థనలు

మక్కా మసీదు పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు

సిటీబ్యూరో, ఏప్రిల్ 4 (నమస్తే తెలంగాణ): రంజాన్ మాసం ఆఖరు శుక్రవారం (జుమ్మత్ ఉల్ విద) మక్కా మసీదు వద్ద నిర్వహించే ప్రత్యేక ప్రార్థనల సందర్భంగా ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు చార్మినార్, మదీనా, ముర్గీచౌక్, రాజేశ్ మెడికల్ హాల్, శాలిబండ రోడ్లను మూసేసి, ట్రాఫిక్‌ను మళ్లిస్తున్నట్లు నగర ట్రాఫిక్ అదనపు సీపీ తెలిపారు. నిర్ణీత సమయంలో ఆయా రూట్లలో వెళ్లే ట్రాఫిక్‌ను చార్మినార్ పరిసర ప్రాంతాల్లో మళ్లింపు చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.

ఫోర్జరీతో.. రూ.18.80 లక్షలు స్వాహా

వెంగళరావునగర్, ఏప్రిల్ 4: ఫోర్జరీ చెక్కులతో బ్యాంక్ అకౌంట్ నుంచి రూ.18.80 లక్షలు స్వాహా చేశారు. ఈ ఘటన మధురానగర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. మధురానగర్ నివాసి సిద్దిరాం రాచేశ్వర్ 2018లో నాగ కిశోర్‌తో కలిసి వ్యాపారాన్ని ప్రారంభించారు. పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ కోసం స్టూడియోను ఏర్పాటు చేశారు. వీరి ఆధ్వర్యంలో జెమిని టీవీలో చదరంగం సీరియల్‌ను రూపొందించారు. అయితే, కొద్ది నెలల తర్వాత చానల్‌లో సీరియల్‌ను నిలిపివేశారు. మూడేళ్ల కిందట సిద్దిరాం బ్లడ్ క్యాన్సర్ బారినపడ్డాడు. బెడ్ రెస్ట్ తీసుకునే సమయంలో అతడి వ్యాపార భాగస్వామి నాగకిశోర్ ఫోర్జరీ సంతకాలతో రూ.18.80 లక్షలు కాజేశాడు. బాధితుడు మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, దర్యాప్తు చేపట్టారు.

లంగర్‌హౌస్‌లో.. ముగ్గురిపై బ్లేడ్‌తో దాడి

మెహిదీపట్నం, ఏప్రిల్ 4: ప్రేమ వ్యవహారంలో ఇరువర్గాలు ఒకరిపై ఒకరు దాడులు చేసుకోగా.. ముగ్గురికి గాయాలయ్యాయి. ఈ ఘటన లంగర్‌హౌస్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం వెలుగు చూసింది. పోలీసుల కథనం ప్రకారం.. లంగర్‌హౌస్ రాందాస్‌పురాలో నివసించే హరిప్రసాద్ పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఏఆర్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు. అతడికి స్థానికంగా ఉన్న ఓ యువతితో ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది. ఈ విషయంలో బుధవారం రాత్రి లంగర్‌హౌస్ కట్టమైసమ్మ ఆలయం సమీపంలో సదరు యువతి, హరిప్రసాద్ కుటుంబీకుల మధ్య గొడవ జరిగింది. ఈ క్రమంలో యువతి కుటుంబసభ్యులు హరిప్రసాద్, సూర్యప్రసాద్, శివ ప్రసాద్‌పై బ్లేడ్‌తో దాడిచేసి గాయపరిచారు. అదే విధంగా.. హరిప్రసాద్ కుటుంబసభ్యులు కూడా దాడికి పాల్పడ్డారని ఆ యువతి కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇరువర్గాలపై కేసులు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

సికింద్రాబాద్‌ను జిల్లాగా ఏర్పాటు చేయండి

సీఎంను కలిసిన జిల్లా సాధన సమితి నాయకులు

సీఎం రేవంత్‌రెడ్డికి వినతి పత్రం ఇస్తున్న జిల్లా సాధన సమితి ప్రతినిధులు

సిటీబ్యూరో/సికింద్రాబాద్, ఏప్రిల్ 4 (నమస్తే తెలంగాణ): సికింద్రాబాద్ జిల్లా ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని సికింద్రాబాద్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్‌కుమార్ గౌడ్ తెలిపారు. సికింద్రాబాద్‌ను జిల్లాగా ఏర్పాటు చేయాలని కోరుతూ గురువారం ఖైరతాబాద్ ఎమ్మెల్యే, సికింద్రాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి దానం నాగేందర్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. జిల్లా ఏర్పాటు ఆవశ్యకతను ఈ సందర్భంగా వివరించారు. దీనిపై స్పందించిన సీఎం రేవంత్‌రెడ్డి.. ఎన్నికలు ముగిసిన తర్వాత జిల్లా ఏర్పాటుకు తీసుకోవాల్సిన చర్యలను పరిశీలించి, సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు పవన్‌కుమార్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో సీఎం దంపతులతో కూడిన చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సమితి నాయకులు సాదం బాల్‌రాజ్ యాదవ్, అశోక్, కృష్ణ ముదిరాజ్, శ్రీకాంత్‌రెడ్డి, జగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ విక్రయిస్తున్న ఇద్దరి అరెస్టు

సిటీబ్యూరో, ఏప్రిల్ 4 (నమస్తే తెలంగాణ): హాష్ ఆయిల్, ఎల్ఎస్‌డీ బ్లాట్స్ విక్రయిస్తున్న ఇద్దరిని హైదరాబాద్ నార్కొటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్, అఫ్జల్‌గంజ్ పోలీసులు కలిసి అరెస్టు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని అనకాపల్లికి చెందిన బండారు యశ్వంత్ 2014లో హైదరాబాద్‌కు వచ్చి.. బీటెక్ పూర్తి చేశాడు. చదువుకునే సమయంలోనే గంజాయికి అలవాటు పడ్డాడు. ఈ క్రమంలోనే ఈవెంట్ ఆర్గనైజర్‌గా మారి..పలు ప్రదేశాలకు టూరిస్ట్‌గా వెళ్లి వచ్చాడు. ఆ సమయంలో టూరిస్ట్ ప్రదేశాల్లో పలువురు గంజాయి, హాష్ ఆయిల్ విక్రయించి డబ్బు సంపాదిస్తున్న విషయాన్ని గుర్తించి, వారితో స్నేహం పెంచుకున్నాడు. అతడు కూడా గంజాయి తక్కువ ధరకు కొనుగోలుచేసి, ఎక్కువ ధరకు విక్రయించడం మొదలు పెట్టాడు. ఈ క్రమంలోనే హోటల్ మేనేజ్‌మెంట్ పూర్తి చేసిన సికింద్రాబాద్ నివాసి కార్తీక్‌తో పరిచయం ఏర్పడింది. వీరిద్దరు కలిసి హాష్ ఆయిల్, గంజాయి, ఎల్ఎస్‌డీ డ్రగ్స్‌ను వివిధ ప్రాంతాల్లో కొనుగోలుచేసి, ఇక్కడ విక్రయిస్తున్నారు. వీరిద్దరిని అరెస్టు చేసి, వారి వద్ద నుంచి లీటర్ హాష్ ఆయిల్, ఐదు ఎల్ఎస్‌డీ బ్లాట్స్‌ను స్వాధీనం చేసుకున్నారు.

గంజాయి విక్రయిస్తున్న ముఠా అరెస్టు

సిటీబ్యూరో, ఏప్రిల్ 4 (నమస్తే తెలంగాణ): గంజాయి విక్రయిస్తున్న అంతరాష్ట్ర ముఠాను వెస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. డీసీపీ రష్మీపెరుమాళ్ కథనం ప్రకారం.. యూపీకి చెందిన అనిల్‌కుమార్ హైదరాబాద్‌లో కూలీగా పనిచేస్తున్నాడు. అతడు యూపీ నుంచి గంజాయిని తీసుకొచ్చి.. ఇక్కడ కార్మికులకు విక్రయిస్తుండటంతో మంచి డిమాండ్ ఉంది. ఈ క్రమంలో తనతో పనిచేసే హరేందర్ మెహన్ ఖాన్, పర్వీజ్ ఖాన్‌ను తన గ్యాంగ్‌లో చేర్చుకున్నాడు. ఒడిశాకు వెళ్లిన అనిల్‌కుమార్ మల్కాన్‌గిరిలో తక్కువ ధరకు గంజాయి కొనుగోలుచేసి, ఇక్కడ తన గ్యాంగ్ సభ్యులతో కలిసి ఎక్కువ ధరకు విక్రయిస్తున్నాడు. విశ్వసనీయ సమాచారం మేరకు ముగ్గురిని అరెస్టు చేసి, వారి వద్ద నుంచి 4.4 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు తదుపరి విచారణను బోరబండ పోలీసులకు అప్పగించారు.

ఫార్మా కంపెనీపై డీసీఏ దాడులు

రూ.23.93 లక్షల ఔషధాలు సీజ్

సిటీబ్యూరో, ఏప్రిల్ 4 (నమస్తే తెలంగాణ): అనుమతి లేకుండా ఔషధాలు తయారు చేస్తున్న ఓ ఫార్మా కంపెనీపై డ్రగ్ కంట్రోల్ అథారిటీ (డీసీఏ) అధికారులు దాడులు జరిపారు. ఈ దాడుల్లో రూ.23.93 లక్షల విలువజేసే ఔషధాలు, తయారీకి వినియోగించే ముడి పదార్థాలను సీజ్ చేశారు. డీసీఏ డీజీ వి.బి.కమలాసన్‌రెడ్డి కథనం ప్రకారం... జీడిమెట్లలోని సుభాష్‌నగర్‌లో 'ఒవైడ్ ఫార్మాకెమ్ ప్రై.లి.' పేరుతో ఔషధాలను తయారు చేస్తున్నారు. అయితే, అక్కడ తయారు చేస్తున్న ఔషధాలకు డీసీఏ నుంచి ఎలాంటి అనుమతి లేదు. సమాచారం అందుకున్న డీసీఏ అధికారులు ఈ నెల 3, 4తేదీల్లో ఒవైడ్ ఫార్మాకెమ్‌పై దాడులు జరిపారు. ఈ దాడుల్లో ఔషధాల తయారీకి సంబంధించిన 19 డ్రమ్ములను గుర్తించారు. వాటిలో 87 కిలోల ఇట్రాకనజోల్, 35 శాతం పెల్లెట్స్, 800 కిలోల యాక్టివేటెడ్ చార్‌కోల్ 250 ఎంజీ, సిమెథికన్ 80 ఎంజీ పెల్లెట్స్ ఉన్నట్లు తెలిపారు. ఈ మేరకు రూ.23.93లక్షల విలువజేసే ఈ ఔషధాలకు సంబంధించిన 19 డ్రమ్ములను సీజ్ చేయడమే కాకుండా.. ఔషధాలకు సంబంధించిన నమూనాలను కూడా సేకరించారు. ఈ దాడుల్లో కుత్బుల్లాపూర్ డీసీఏ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.విజయ్ గోపాల్, జీడిమెట్ల డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఎ.సరిత, కుత్బుల్లాపూర్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఇ. తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

సరోజినీ కంటి ఆస్పత్రి సూపరింటెండెంట్‌కు బెదిరింపులు

మెహిదీపట్నం, ఏప్రిల్ 4 : కోర్టు కేసు పేరుతో గత ఐదేళ్లుగా అక్రమంగా కళ్లద్దాల దుకాణం నిర్వహించడమే గాక, నిబంధనలు పాటించడం లేదన్నందుకు లాయర్‌తో వచ్చిన ఆ దుకాణం యజమాని సరోజిని కంటి ఆస్పత్రి సూపరింటెండెంట్‌ను బెదిరించాడు. మెహిదీపట్నంలోని సరోజినీ దేవి కంటి ఆస్పత్రి ఆవరణలో అజీజ్ ఎన్నో ఏళ్లుగా కళ్లద్దాల షాపును నిర్వహిస్తున్నాడు. ఔట్ పేషెంట్ విభాగం వద్ద తన మనుషులను ఏర్పాటు చేసి, కళ్లద్దాలు తన దుకాణంలోనే కొనాలంటూ.. కంటి వైద్యం కోసం వచ్చే రోగులను బలవంతం చేస్తున్నాడు. సూపరింటెండెంట్ డాక్టర్ రాజలింగం వద్దకు అతడిపై ఫిర్యాదులు రావడంతో అజీజ్‌ను పిలిచి మందలించారు. బుధవారం అజీజ్ తన లాయర్‌తో వచ్చి.. నీ అంతు చూస్తానంటూ.. సూపరింటెండెంట్‌ను బెదిరించడం ఆస్పత్రిలో కలకలం రేపింది. ఇదిలా ఉండగా.. ప్రతి సంవత్సరం 10 శాతం అద్దెను పెంచాల్సి ఉండగా.. గత ఐదేళ్లుగా అజీజ్ అద్దె పెంచకుండా షాపును నిర్వహిస్తున్నట్లు సూపరింటెండెంట్ డాక్టర్ రాజలింగం తెలిపారు. అతడు నిబంధనలు పాటించడంలేదని.. సిబ్బందిని, తనను కూడా బెదిరిస్తున్నాడని పేర్కొన్నారు. ఈ ఘటనపై వైద్యశాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు సూపరింటెండెంట్ తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-328107

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-319987

MEANS OLD AGE HOME

★వృద్ధులు & భార్యాభర్తలు A/C & N/C అటాచ్డ్ బాత్‌రూమ్, మేడిపల్లి/ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు. ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి మరియు 24/7 మెడికల్ సర్వీస్. ఫోన్: 7981467036, 9391039990, 9515474083. NT-311865

PLOT FOR SALE

★శ్రీశైలం హైవేలో 12 ఎకరాలు DTCP లేఅవుట్ LP No. వచ్చింది మార్కెటింగ్‌కు ఇవ్వబడును. అడ్వాన్స్ రూ।।లు కంపల్సరీ ఉంటుంది. 9177619716. NT-328320

★ఇప్పడే ఇల్లు కట్టుకుని ఉండే విధంగా లేదా రెంటుకు ఇచ్చుకునే అవకాశం All Devps.తో, బ్యాంకు లోన్‌తో, తక్కువ ధరలో ప్లాట్లు కలవు. ఉగాది పర్వదినం సందర్భంగా మొదటి 5 మందికి Kg. వెండి ఉచితం. సంప్ర: 6309771255. NT-328115

★బీబీనగర్ to అనంతారం, కీసర & ECIL 100 ఫీట్ రోడ్‌కు LRSతో రెసిడెన్షియల్ ప్లాట్లు నియర్ AIIMS & RRR గ।। కే।। 4,000/- మాత్రమే. స్పా।।రి।।: 9032677876. NT-320389

★హైదరాబాద్‌కు అతి చేరువలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న NH-65, విజయవాడ హైవేకి ఆనుకొని 50 Acres HMDA & RERA అప్రూవ్డ్ మెగా వెంచర్, ఆల్ డెవలప్‌మెంట్స్, Ready to Construction, Bank Loan Available. Ph: 9059616468, L.B.Nagar to 35 Km. only Site. NT-327981

★GBR గ్రూప్ వారి ఇబ్రహీంపట్నం టౌన్ 100 Ft. రోడ్ ఫేసింగ్, HMDA, RERA అప్రూవల్ కలిగిన విల్లా ఓపెన్ ప్లాట్లు కలవు. BDL, NSG, Cluster Park, BEL కంపెనీల దగ్గరలో All developmentsతో Bank Loan కలదు. Cell: 7075596445. NT-327979

★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఔట్లో పుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రెస్టుతో 20 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. NT-311878

HMDA PLOTS

★వరంగల్ హైవే భువనగిరిలో HMDA & RERA Rs. 14,000/-, వంగపల్లిలో DTCP Resorts సౌకర్యంతో Rs. 11,000/-, జనగాంలో DTCP 6,000/-. స్పాట్ రిజిస్ట్రేషన్. 8464919899. NT-340401

HMDA & RERA PLOTS

★3-5 సంవత్సరాలలో Future City బీబీనగర్‌లో 200 ఎ।। AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA & RERA ప్లాట్లు 60% లోన్‌తో గేటెడ్ కమ్యూనిటీలో కలవు: 8109994456. NT-320386

FARM PLOTS FOR SALE

★GBR గ్రూప్ వారి అద్భుతమైన ఆఫర్: కే।। 6,999/- VIJ హైవే రామోజి ఫిలింసిటీ దగ్గరలో L.B.నగర్ నుండి 28 కి.మీ.లో సైట్ కలదు. గే।।ఆ।।డె।। విత్ ఫ్రూట్స్ ప్లాంటేషన్ (17 రకాలు). Ph: 9989032598. NT-319748

PLOT FOR BUY/SALE

★పెద్దఅంబర్‌పేట్, కోహెడ, పసుమాములు, అబ్దుల్లాపూర్‌మెట్టు, బాటసింగారం, శ్రీమిత్ర, జనవైతన్య గ్రీన్‌సిటీ, మౌంట్ ఒపేరా, సింగరేణి కాలనీలో ప్లాట్లు కొనబడును/అమ్మబడును. No Brokers. 9553973999/6303049720. NT-311971

FLAT FOR SALE

★Ready to move: 2/3 BHK 1065 to 1435 Sft. Flats @ Ameenpur, Chanda Nagar, Gated community, All Modern Amenities. Ph: 7411588999. NT-311883

★Kukatpally Pragathi Nagar 2BHK Flats 50 Lakhs, 3BHK Flats 66 Lakhs, Occup: 25 Months Villas Dundigal ORR Exit 5. Rs. 1.20 Crores. Kamkole Sadashivpet Lemon Tree Resorts DTCP RERA Plots Bank Loans. Wanted Marketing Associates, Teams, Commission basis. Contact: 7416613247. NT-327857

★Ready to Move: Hayathnagar Near Vijayawada Highway Beside Bus Stop Sup. Luxurious 3BHK Flats, 2 Side 30' Rd. Ph: 9247326642 / 9849801477. NT-327956

★Luxury 2BHK Flats upto 1000 Sft. all Amenities. Sri Balaji Nilayam, Near Srikara Hospital, Peerzadi guda. 9848011755 / 9912211755. NT-319480

★Saleem Nagar Deluxe Furnished Flat for Sale in 1st Floor also 2 Deluxe Flats in Fifth Floor. Cont: 9247531835. NT-319481

HOUSE FOR SALE OR RENT

★Independent House for Sale and Rent with All Eminities at Banjara Hills. Contact: 9000755155, 7013188948. NT-327876

HOUSE FOR SALE

★పహాన్ చెరువు దగ్గర ఇండ్రిశంలో 144 చ।।గ।।లో రెడీ టూ ఆక్యుపై, 2BHK ఇండిపెండెంట్, కొత్త ఇల్లు అమ్మకమునకు కలదు (ఖరీదు 92 లక్షలు). 9390024158, 9381562113. NT-328317

WANTED

★Hiring Software Engineers, Freshers. Domain: AWS Devops, Java (Location: Hyd.). Any Graduation (2013 to 2024). Ph: 9666022924. NT-311881

★ప్రముఖ లియల్ ఎస్టేట్ కంపెనీకి మార్కెటింగ్ చేయుటకు Executives (M) Insurance Agents, రిటైర్డ్ ఎంప్లాయిస్, హౌస్‌వైఫ్స్ Any Business Persons, Students, Agents (పార్ట్/ఫుల్ టైమ్) కావలెను. Fixed Salaries, Commissions, Incentives & Foreign Trips. Ph: 7355469999 / 8143111155. NT-1215

WANTED

★Urgent Requirement for B.Pharmacist for Medical Shop at Uppal Location. Contact us on: 9006418566. NT-328114

★Wanted Agents, Associates Franchise throughout Telangana for Abroad Medical College Admission. 8881116865 / 8881115253. NT-311882-All

అర్జెంటుగా కావలెను

★మా (VI SOLUTIONS) నందు స్త్రీ, పు।। కావలెను. ఎటువంటి ఒత్తిడి, పెట్టుబడి లేకుండా సంపాదించు కోవాలనుకునే వారికి గొప్ప అవకాశం. ఫుల్ టైం & పార్ట్ టైం. నెలకు 15,000/- నుండి 30,000/- వరకు సంపాదించే అవకాశం. ఉద్యోగులు, నిరుద్యోగులు, గృహిణిలు, రిటైర్డ్ ఆఫీసర్లు, విద్యార్థులు అందరూ అర్హులు. సంప్ర: 7997176192, 9704663465. NT-NLG

LEASE

★G+3 (8000 Sft.) Commercial Building for Lease for Colleges and Coaching Centers (Existing College Running), Nagarjuna Nagar, Kamma Sangham Road, Ameerpet-73. Contact: 9866079219. NT-319780

CHANGE OF NAME

★నేను, కాండ్రేగుల రాజరాజేశ్వరి, భర్త: మల్ల రవిశంకర్, నివాసం: ఫ్లాట్ నెం. 402, ఎస్.ఎస్. రెసిడెన్సీ, రోడ్ నెం. 10, అల్వాల్ హిల్స్, ఓల్డ్ అల్వాల్, మేడ్చల్-మల్కాజ్‌గిరి-500 010 తెలియజేయునది ఏమనగా, ఆఫిడవిట్ తేది: 04-04-2024 ప్రకారం నా పేరును మల్ల రాజరాజేశ్వరి నుండి కాండ్రేగుల రాజరాజేశ్వరిగా మార్చుకోవడమైనది. NT-328321

★I, RENUKA RANI GUPTA, D/o. Late Anand Bihari Agarwal and Late Umavathi Agarwal, Wife of Rupesh Kumar Agarwal, Resident of Malakpet, H